## అంతర్జాల సమావేశానికి హాజరైన సభ్యులు

1.డా.జి.ఝాన్సీవాణి G. Jansi Vani

ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గూడూరు.

2.శ్రీ.కె.మోహనరావు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

రాపూరు.

3.డా.కె.వి.సత్యనారాయణ

డికె ప్రభుత్వడిగ్రీ కళాశాల

నెల్లూరు.

4.డా.సి.హెచ్.విజయకుమార్

ప్రభుత్వడిగ్రీకళాశాల

నాయుడుపేట.

5.డా.ఎల్.జ్యోతీశ్వరనాయుడు

విశ్వోదయప్రభుత్వకళాశాల

వెంకటగిరి.

# పాఠ్యప్రణాళిక నిర్మాణమండలి ( బిఓఎస్) సమావేశం

విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో తెలుగు బిఓఎస్ అంతర్జాల సమావేశం 31.10.2023 సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించడం జరిగింది. తెలుగు బిఓఎస్ చైర్మన్ గారు ఈ విశ్వవిద్యాలయ ప్రాంతం నుండి బదిలీ కావడంతో సభ్యులందరం కలసి డిగ్రీ ప్రథమ,ద్వితీయ సెమిస్టర్లకు సంబంధించిన తెలుగు పాఠ్యాంశాలు, మాదిరి ప్రశ్నపత్రాలు తదితర అంశాలపై చర్చించుకుని కొన్ని తీర్మానాలను ప్రతిపాదించడం జరిగింది.

## సమావేశంలో తీర్మానించిన అంశాలు

## ప్రథమసెమిస్టర్

1. 1,2 మరియు 3 వ యూనిట్ ల పాఠ్యాంశాల విషయం లో ఎటువంటి సవరణలు లేవు.

2. 4వ యూనిట్ లో సుదీర్ఘమైన 'అసమర్థుని జీవయాత్ర' నవలకు బదులుగా ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకంగాను సందేశాత్మకంగాను ఉండే వేరే ఏదైనా చిన్న నవలను రాబోయే అకడమిక్ సంవత్సరంలోనైనా మార్పుచేయాలని సూచన.

3. 5వ యూనిట్(మూడు వాఙ్మయశిఖరాలు) లో మహనీయుల జీవితచరిత్రను నేటియువతకు పరిచయం చేయడం సదుద్దేశమే అయినప్పటికి ఆ వ్యాసాల్లోని భాష సరళగ్రాంధికంగా ఉండి నేటి విద్యార్థులకు మింగుడుపడనిదిగా ఉండడంతో వారు ఉత్సాహం చూపడంలేదు. అదే సులభమైన భాషలో ఉంటే వారు త్వరితగతిన అర్థంచేసుకుని ఆసక్తిగా చదివే అవకాశం మెండు కావున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని మనవి.

4. ప్రశ్నాపత్రంలో సందర్భసహితవ్యాఖ్యలు మొదటిరెండు యూనిట్లలో ఒక్కోపాఠం నుండి రెండు చొప్పున మొత్తం నాలుగు ఇవ్వాలి.

5. వ్యాకరణాంశాలలో ఛందస్సుకు సంబంధించి వృత్తపద్యాలను మాత్రమే

ఇవ్వాలి. జాతులు,ఉపజాతుల పద్యాలను సిలబస్ నుండి తొలగించాలి.

6. APSHE వారు రూపకల్పనచేసిన ప్రశ్న పత్రనమూనా ని బోర్డు సభ్యులు యదాతథంగా ఆమోదించడం జరిగింది.

## రెండవసెమిస్టర్

రెండవసెమిస్టర్ సిలబస్ మరియు ప్రశ్నా పత్రనమూనా కి సంబంధించి బోర్డుసభ్యులు యదాతథంగా ఆమోదించడం జరిగింది.

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UG Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24) Four years Programme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

బి.ఏ, బి. ఎస్. సి., బి. కాం. తదితర ప్రోగ్రాములు (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

General Telugu - సాధారణ తెలుగు

Semester – 1 – సాహితీ సౌరభం

- **అభ్యసన లక్ష్యాలు**

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించడం

ఆదికవి నన్నయ కాలంనాటి భాష, సంస్కృతులను పరిచయం చేయడం

2. జాషువా కాలంనాటి మతపరిస్థితులు, గబ్బిలం కావ్య విశేషాలు తెలియజేయడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందింపజేయడం

3. సంపన్న కుటుంబాలలోని పరిస్థితులు, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన కల్పించడం

4. జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో అర్థం చేసుకోవడంతో పాటు మన పల్లెటూళ్లు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో తెలియజేయడం

5. జీవిత చరిత్ర ప్రక్రియను, దాని విశిష్టతను పరిచయం చేయడం

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం

వ్యాకరణాంశాల ద్వారా భాషాసామర్థ్యాన్ని పెంపొందింపజేయడం

G. Jansi Vani

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

బి.ఏ, బి. ఎస్. సి., బి. కాం. తదితర ప్రోగ్రాములు (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

## General Telugu - సాధారణ తెలుగు

### Semester – 1 – సాహితీ సౌరభం

### పాఠ్య ప్రణాళిక

**యూనిట్ -I (ప్రాచీన కవిత్వం)**

రాజనీతి – నన్నయ్య - ఆంధ్ర మహాభారతం – సభాపర్వం – ప్రథమాశ్వాసం (26-57 పద్యాలు)

- నన్నయ్య - కవి పరిచయం
- రాజనీతి - పాఠ్యాంశ ఇతివృత్తం
- ప్రజాపాలన – నాడు, నేడు
- రాజనీతి పాఠ్యాంశ సందేశం

**యూనిట్ -II (ఆధునిక కవిత్వం)**

గబ్బిలం - జాషువా - ప్రథమ భాగం (1-40 పద్యాల వరకు)

- గుర్రం జాషువా – కవి పరిచయం, కవితా శైలి
- గబ్బిలం పాఠ్యాంశ ఇతివృత్తం
- కావ్య రచనా నేపథ్యం
- పాఠ్యాంశ సందేశం

**యూనిట్ -III (కథానిక)**

అలరాస పుట్టిళ్ళు – కళ్యాణ సుందరీ జగన్నాథ్

- రచయిత్రి పరిచయం
- కథాంశం
- కథా నేపథ్యం, సందేశం
- పాత్ర చిత్రణ

**యూనిట్ -IV (నవల)**

అసమర్థుని జీవయాత్ర - గోపీచంద్

- గోపీచంద్ – రచయిత పరిచయం
- నవల ఇతివృత్తం, పాత్ర చిత్రణ
- నవల నేపథ్యం
- నవలా సందేశం

**యూనిట్ -V (జీవిత చరిత్ర)**

మూడు వాఙ్మయ శిఖరాలు - తిరుమల రామచంద్ర

- తిరుమల రామచంద్ర – కవిపరిచయం
- వేటూరి ప్రభాకర శాస్త్రి
- నిడదవోలు వేంకట రావు
- మానవల్లి రామకృష్ణ కవి

**వ్యాకరణం**

సంధులు: అత్వ, ఇత్వ, ఉత్వ, త్రిక, సరళాదేశ, గసడదవాదేశ, ద్విరుక్త టకార, సవర్ణ దీర్ఘ, గుణ, యణాదేశ, వృద్ధి సంధులు.

సమాసాలు: అవ్యయీభావ, తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

అర్థాలంకారాలు : ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతర న్యాస, అతిశయోక్తి, శ్లేష.

శబ్దాలంకారాలు: వృత్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, అంత్యానుప్రాస

వృత్తాలు: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము

జాతులు : కందం, ద్విపద

ఉపజాతులు : ఆటవెలది, తేటగీతి, సీసం

ముత్యాలసరాలు

G. Jansi rani

- <u>ఆధార గ్రంథాలు:</u>

1. శ్రీమదాంధ్ర మహాభారతము - సభాపర్వము-తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2. గబ్బిలం - జాషువా
3. అలరాస పుట్టిళ్లు - కళ్యాణ సుందరీ జగన్నాథ్
4. అసమర్థుని జీవయాత్ర - త్రిపురనేని గోపీచంద్
5. మూడు వాఙ్మయ శిఖరాలు - తిరుమల రామచంద్ర

- <u>సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:</u>

1. నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన మొదలైన ప్రసిద్ధ కవుల పాఠ్యాంశేతర పద్యాలను ఇచ్చి, విద్యార్థులచేత సమీక్షలు రాయించడం; ఆయా పద్యాల్లోని యతిప్రాసాది ఛందోవిశేషాలను గుర్తింపజేయడం.
2. విద్యార్థులచేత పాఠ్యాంశాలకు సంబంధించిన వ్యాసాలు రాయించడం (సెమినార్/అసైన్మెంట్)
3. ప్రాచీన పాఠ్యాంశాలలోని సమకాలీనతను గూర్చిన బృంద చర్చ, ప్రాచీన సాహిత్యాన్ని నేటి సామాజిక దృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం.
4. చారిత్రిక, సాంస్కృతిక అంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.
5. వ్యక్తిగత/బృంద ప్రాజెక్టులు చేయించడం.

- <u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. ఆదికవి నన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని, రచనలు మెళకువలను గ్రహించగలరు.
2. జాషువా కాలంనాటి మతపరిస్థితులను, గబ్బిలం కావ్య విశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.
3. అలరాస పుట్టిళ్లు కథా నేపథ్యాన్ని, సంపన్న కుటుంబాలలోని పరిస్థితులను, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన చేసుకోవడంతో పాటు కథా రచన ఎలా చేయాలో తెలుసుకుంటారు.
4. అసమర్థుని జీవయాత్ర రచనలో అప్పటి మన పల్లెటూళ్లు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో, జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో విద్యార్థి తెలుసుకుంటాడు. ఒక తరం జీవితాన్ని కళ్లకు కట్టే మనోవైజ్ఞానిక నవలగా పేరు పొందిన అసమర్థుని జీవయాత్ర విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది.
5. వేటూరి ప్రభాకర శాస్త్రి, నిడదవోలు వేంకటరావు, మానవల్లి రామకృష్ణ కవి వంటి ప్రముఖుల జీవిత చరిత్రలను తిరుమల రామచంద్ర ఎలా రాశారో అధ్యయనం చేయడంతోపాటు జీవిత చరిత్ర ప్రక్రియను ఎలా రచించాలో తెలుసుకుంటారు.
6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యం పెంపొందుతుంది.

G. Jansi Vani

- <u>ప్రశ్నాపత్ర నమూనా</u>

అ-విభాగము

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు 5x5=25 మా

కింది 10 ప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి.

అ. కంఠస్థ పద్యాలు రెండు మొదటి యూనిట్ నుంచి ఒకటి రెండవ యూనిట్ నుంచి ఒకటి

ఆ. సందర్భ సహిత వ్యాఖ్యలు ఇచ్చిన రెండు రాయాలి. ఒక్కొక్క దానికి రెండున్నర మార్కులు

(పై రెండు ప్రశ్నలూ మొదటి రెండవ యూనిట్ల నుండి మాత్రమే ఇవ్వవలెను.)

ఇ. సంధులు (8-5)

ఈ. సమాసాలు (8-5)

ఉ. అలంకారాలు (2-1)

ఊ. ఛందస్సు (2-1)

ఊ. చిన్న ప్రశ్న 3 వ యూనిట్ నుంచి

ఎ. చిన్న ప్రశ్న 4 వ యూనిట్ నుంచి

ఏ. చిన్న ప్రశ్న 5 వ యూనిట్ నుంచి

ఆ - విభాగము

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు- ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5x10=50 మా

అ. ప్రతిపదార్థ పద్యాలు (అంతర్గత ఛాయిస్) (2-1)

I వ యూనిట్ నుంచి ఒకటి, II వ యూనిట్ నుంచి ఒకటి రెండు పద్యాలు ప్రతిపదార్థాలకోసం ఇవ్వాలి.

ఆ. I, II యూనిట్ల నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఇ. III యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఉ. IV యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఊ. V యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

- <u>ప్రశ్నాపత్ర నిర్మాతలకు సూచనలు</u>

ప్రతిపదార్థ పద్యాలు, కంఠస్థ పద్యాలు "రాజనీతి, గబ్బిలం" అనే రెండు పాఠ్యాంశాల నుండి కింద సూచించిన పద్యాలను మాత్రమే ఇవ్వాలి.

<u>ప్రతిపదార్థ & కంఠస్థ పద్యాలు</u>

<u>రాజనీతి</u>

కడు జనువాడవై - 32

ఉత్తమ మధ్యమాధమ – 37

బహుధనధాన్య సంగ్రహము – 53

వదలక బుద్ధి – 54

<u>గబ్బిలం</u>

చిక్కిన కాసుచే - 1

పూపవయస్సులో - 2

ముప్పు ఘటించి - 3

హృదయము లేని – 18

ప్రతిమల పెండ్లి - 19

మృగపక్షిత్వ – 31

Model Question Paper. General Telugu.

Semester -1. Shahithi Sourabham.

Time -3hrs. Max.Marks-75

---

## అ-విభాగం

1.కింది 10 ప్రశ్నలలో ఏదైనా 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి. ( 5×5 = 25 )

అ) కిందిపద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి.

1.ఉత్తమ మధ్యమాధమ............................కాలముఁదప్పకుండగన్

2.చిక్కినకాసుచే ..................................గడగొట్టుబిడ్డడై

ఆ)కిందివానిలో రెండింటికి సందర్భసహితవ్యాఖ్యలు రాయండి.

1. అవశ్యమునెగ్గొనరించు నతడు శక్రుండైనన్

2. వార్తయందు జగము వర్తిల్లుచున్నది

3. అప్పువడ్డదిసుమీ భరతావని వీనిసేవకున్

4. సత్యవాక్యమునకుఁ జావులేదు

ఇ)కిందివానిలో ఐదింటిని విడదీసి సంధిపేరును తెలపండి.

1.పెంపడరు 2.అగుదురుగాక 3.అభ్యంతరము 4. శతైకవృద్ధి

5. ఆముదపుదీపము 6. సహోదరి 7. క్షుధానలము 8.తుత్తునియలు

ఈ) కిందివానిలో ఐదింటికి విగ్రహవాక్యము రాసి సమాసము పేరును తెలపండి.

1. ధనధాన్యములు 2.అసాధ్యము 3. సత్యవాక్యము 4. అష్టాంగములు

5.చోరభయము 6.జితేంద్రియుడు 7.ఖగరాజ్ఞి 8.గగనగంగ

ఉ) కిందివానిలో ఒక అలంకారాన్ని సోదాహరణంగా వివరించండి.

1.వృత్యనుప్రాసము 2. అతిశయోక్తి

ఊ) కింది పద్యపాదాన్ని గణవిభజన చేసి యతిప్రాసలను గుర్తించి అది ఏ

పద్యపాదమో తెలపండి

బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం

లేదా

మత్తేభము పద్యలక్షణాలను తెలిపి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

ఎ)'అలరాసపుట్టిళ్ళు' లో అక్కమ్మ పాత్ర.

ఏ) త్రిపురనేని గోపిచంద్ జీవితం,సాహిత్యం.

ఐ) నిడదవోలు వెంకటరావుగారు పొందిన సత్కారాలు.

## ఆ-విభాగం

ప్రతిభాగంనుండి ఒక్కొక్కప్రశ్నకు జవాబు రాయండి. (5×10=50 మా)

అ) కడు(జనువా(డునై పురుషాకారియు దక్షుడునైన మంత్రిపెం

పడరగ రాజపుత్రుల మహాధనవంతుల(జేసి వారితో

నొడబడి పక్షమేర్పడ(గ నుండడుగా, ధనమెట్టివారికిం

గడుకొని చేయకుండునె జగన్నుత గర్వము దుర్విమోహమున్

లేదా

ముప్పుఘటించి వీని గలిమిన్ గబళించి దేహమున్

బిప్పి యొనర్చు నీ భరతవీరుని పాదము కందుకుండగా

జెప్పులు గుట్టి జీవనము సేయునుగాని నిరాకరింప లే

దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతావని వీని సేవకున్.

ఆ) ప్రజాపాలనలో రాజులు పాటించవలసిన ధర్మాలేవి?

లేదా

పంచముడు గబ్బిలంతో తన ఆవేదనను నివేదించిన విధానాన్ని వివరించండి

ఇ) ' అలరాస పుట్టిళ్ళు' కథా సారాంశాన్ని తెలపండి.

లేదా

సత్యవతి, చెంగల్వరాయుడు ల ప్రేమవృత్తాంతాన్ని తెలపండి.

ఈ) సీతారామారావు వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

లేదా

రామయ్యతాత సీతారామారావుకు తెలిపిన జీవితతత్వం.

ఉ) మానవల్లి వ్యక్తిత్వాన్ని తిరుమలరామచంద్ర వర్ణించిన విధం.

లేదా

వేటూరి ప్రభాకరశాస్త్రి జీవితవిశేషాలను వివరించండి.